ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందంజ

- **ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి**

గద్వాల, ఆగస్టు15 : రాష్ట్రప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందని ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి,ప్రభుత్వసలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జితేందర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతకాన్ని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, కలెక్టర్ సంతోష్, గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని ఆడపడుచులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో ఇప్పటివరకు 86,32,171మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని వారికోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.30.68కోట్లు ఖర్చు చేసిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు వైద్య పరిమితి పెంచడంతో జిల్లాలో 3,830మంది పేదలు చికిత్సలు పొందారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 4.50లక్షల గృహాల నిర్మాణాలకుగా నూ ప్రతి నియోజకవర్గంలో 3500 గృహాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మీ పథకం కింద కేవలం రూ.500లకు వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. దీని వల్లలో 87,751 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఇప్పటి వరకు 48,683 మంది గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గృహాజ్యోతి కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు జిల్లాలో ఇప్పటి వరకు లక్షా40,440 మందికి జీరో బిల్లులు జారీ చేసినట్లు తెలిపారు. దీంతో జిల్లాలో 76,358 కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం సబ్సిడీ కింద రూ.3,67,68,000 అందజేసిందన్నారు. అనంతరం బాలభవన్, కేజీబీవీ, ఎస్ఆర్, ప్రగతి విద్యానికేతన్ విద్యార్థుల నృత్యాలు అహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కరాటే విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన ఇచ్చారు. అనంతరం జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ముఖ్యఅతిథి ప్రశంసాపత్రాలు అందజేశారు. పరేడ్ మైదానంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు. జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎలక్ట్రానిక్ ట్రై సైకిళ్లు అందజేశారు. అంతకు ముందు గద్వాల ఎమ్మెల్యే, ఎంపీ మల్లు రవి ముఖ్యఅతిథి జితేందర్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేలు అందజేసి జెండా కార్యక్రమానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్లు నర్సింగరావు, శ్రీనివాస్‌రావు, ఆర్డీవో రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి

హామీల అమలుకు ప్రాధాన్యం

- **రాష్ట్ర షెడ్యూల్డు కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతమ్**

వనపర్తి,ఆగస్టు15(నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతమ్ అన్నారు. ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నదని, పథకాల అమలు ద్వారా పేదలకు మేలు జరుగుతుందని ప్రీతమ్ పేర్కొన్నారు. వనపర్తి కలెక్టరేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, ఎమ్మెల్యే మేఘా రెడ్డితో కలిసి ప్రీతమ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందున్నదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడానికి అత్యంత ప్రాధాన్యనిస్తున్నారని, ఉచిత బస్సు విజయవంతంగా అమలవుతుందని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని రెట్టింపు చేసి రూ.10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. సొంతింటి కలను త్వరలోనే సాకారం చేసేలా ప్రభుత్వం కార్యాచరణ తీసుకుంటున్నదని, అలాగే మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి పథకాల ద్వారా అర్హులందరికీ పథకాలు అమలవుతున్నాయని, రెండు లక్షల రుణ మాఫీని ఏకకాలంలో చేయడం ద్వారా రైతులంతా సంతోషంగా ఉన్నారని ప్రీతమ్ పేర్కొన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన 156 ఉద్యోగులకు అవార్డులు, ప్రశంసాపత్రాలను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ అందజేశారు. అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్ , ఎం.నగేశ్, మహిళ శిశు సంక్షేమ అధికారిణి లక్ష్మీబాయి, పీఆర్ఈఈ మల్లయ్య, మిషన్‌భగీరథ ఈఈ మేఘారెడ్డి, జిల్లా దవాఖాన సూపరిండెంట్ రంగారావు, జిల్లా వైద్యారోగ్య శాఖ కో-ఆర్డినేటర్ చైతన్యగౌడ్, డీఎల్‌పీవో రఘునాథరెడ్డి, జిల్లా వైద్యాధికారి జయచంద్రమోహన్, జెడ్పీ సీఈవో యాదయ్య, డీపీఆర్‌వో సీతారాములకు మొత్తం 11మందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఆర్డీవో పద్మావతి, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో 17మంది, క్యాంపు ఆఫీస్‌లో 7మంది, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 15, ఇంటర్ విద్యాధికారి నుంచి ఒకరు, బీసీ వెల్ఫేర్ నుంచి ఒకరు, స్టేట్ ఆడిట్ ఆఫీస్ నుంచి ఒకరు, హుమెన్ డిపార్ట్‌మెంట్ నుంచి 9, మెడికల్ కళాశాల నుంచి ఇద్దరు వైద్యులకు, జనరల్ దవాఖాన నుంచి ఐదుగురు వివిధ శాఖల నుంచి మొత్తం 156 మందికి ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మహేశ్, అధికారులు పాల్గొన్నారు.

వనపర్తి కలెక్టరేట్‌లో జెండా వందనం చేస్తున్న రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతమ్

చదువుతోనే..సమాజంలో మనుగడ

గట్టు, ఆగస్టు 15 : చదువుతోనే సమాజంలో మనుగడ సాధించవచ్చనే విషయాన్ని ప్రతి విద్యార్థి గమనించి మసలుకోవాలని మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల పిలుపునిచ్చారు. మండలంలోని తప్పెట్లమొర్సు, మాచర్లలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో కేక్ కట్‌చేసి ఆమె జన్మదినాన్ని నిర్వహించారు. తప్పెట్లమొర్సు పాఠశాలకు జెడ్పీటీసీ మైక్, బ్యాండ్ సెట్‌ను వితరణ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కృష్ణయ్యగౌడ్, సామేల్, పరుశురాముడు, తిమ్మప్ప, తిమ్మప్ప, హన్మంతు పాల్గొన్నారు.

శ్మశానవాటిక కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

గద్వాల అర్బన్, ఆగస్టు 15 : కేటీదొడ్డి మండలంలోని ఇర్కిచేడు తండాలో శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం తండాలో ఓ వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ వ్యక్తిని ఖననం చేసేందుకు శ్మశానవాటికకు తరలించే క్రమంలో తండాకు చెందిన ఒక వ్యక్తి శ్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేసి ఇక్కడ శ్మశానవాటిక స్థలం లేదంటూ తండా వాసులందరికి వెనక్కి పంపాడు. ఈ విషయంపై కేటీదొడ్డి పోలీస్‌కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా..ఎస్సై కబ్జాకు గురి చేసిన వ్యక్తికే వత్తాసు పలుకుతూ తమను ధూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి కబ్జాకు గురి చేసిన వ్యక్తితో పాటు ఆయనకు సహకరించి పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇర్కిచేడు గ్రామస్తులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

అమరచింత, ఆగస్టు 15: ప్రభ్వుతం మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ పేర్కొన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎగురవేసి మహిళా సంఘాల సభ్యులకు రూ.36లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

గద్వాల అర్బన్,ఆగస్టు 15 : సీయం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం జిల్లా కేంద్రంలోని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత నివాసంలో ఎంపీ మల్లురవి పంపిణీ చేశారు. సుజాతకు రూ. 60వేలు, లక్ష్మికి రూ.15వేలు, ఖలీల్ అహ్మద్‌కు రూ.35వేలు, సరస్వతికి రూ.7వేలు, ఆదిత్యకు రూ.33వేల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్మృతివనంలో మొక్కలు నాటి అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, నాయకులు తిరుపతయ్య, ఇసాక్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణమూర్తి ఉన్నారు.

25 మొబైల్ ఫోన్ల రికవరీ

అయిజ, ఆగస్టు 15 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు సీఐ టాటాబాబు తెలిపారు. గురువారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు సీఐ వాటిని అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఏడాదిలోనే అయిజ పోలీస్ స్టేషన్ పరిధిలో 385 ఫోన్లను రికవరీ చేసినట్లు వెల్లడించారు. అనంతరం ఎస్సై, పోలీస్ సిబ్బందిని సీఐ అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై విజయ్‌భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

అయిజ, ఆగస్టు 15 : ఓ మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన అయిజ పట్టణంలో గురువారం చోటుచేసుకున్నది. ఎస్సై విజయ్‌భాస్కర్ కథనం మేరకు అయిజ పట్టణానికి చెందిన బోయ రాముడుకు 13ఏండ్ల కిందట మొదటి భార్యతో వివాహం జరిగింది. వీరికి 12ఏండ్ల బాలిక ఉన్నది. మొదటి భార్య అనారోగ్యం పాలవ్వడంతో ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ జిల్లా పెద్ద కడుమారుకు చెందిన రాధ (22)ను ఆరునెలల కిందట వివాహం చేసుకున్నాడు. రెండో భార్యను వేరొక ఇల్లు అద్దెకు తీసుకొని రాముడు ఉంటున్నాడు. బుధవారం రాత్రి భర్త ఇంట్లో లేని సమయంలో రాధ చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గద్వాల దవాఖానకు తరలించినట్లు పేర్కొన్నారు. తన కూతురు కడుపు నొప్పితో బాధపడుతుండేదని, కడుపు నొప్పి భరించలేకే ఆత్మహత్య చేసుకున్నదని గురువారం తండ్రి లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు.

వ్యక్తిపై దాడి : కేసు నమోదు

వడ్డేపల్లి, ఆగస్టు 15 : మండలంలోని జక్కిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దాడి చేసి గాయపర్చిన ఘటన గురువారం చోటు చేసుకున్నది. ఏఎస్సై అయ్యన్న తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాఘవేంద్ర అనే రైతుపై పొలం విషయంలో గురువారం ఉదయం అదే గ్రామానికి చెందిన రంగస్వామి అతని కుమారులు, అల్లుడు బూతులు తిడుతూ దాడి చేయగా తలకు రక్త గాయాలు అయ్యాయి. బాధితుడు రాఘవేంద్ర పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★జడ్చర్ల టౌన్‌లో @ DTCP, RERA అప్రూవ్డ్ వెంచర్‌లో వెంటనే ఇళ్ళు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్, సీసీ రోడ్స్, బ్యాంక్ లోన్‌తో కలవు. 6309977999
NT- 40

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

మది నిండా.. జాతీయ పండుగ

- **రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**
- **ఆకట్టుకున్న ప్రభాతభేరి**
- **ఆకర్షణగా నిలిచిన చిన్నారుల వేషధారణ**

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, ఆగస్టు15 : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో విద్యార్థి, ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారి వారి కార్యాలయాలపై జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అంతకుముందు ఉదయాన్నే పలువీధుల గుండా విద్యార్థులతో ప్రభాత భేరి నిర్వహించగా చిన్నారులు జాతీయ నాయకులు వేషధరణలతో ఆకట్టుకున్నారు. వనపర్తిలో ప్రభాతభేరిలో పెద్ద జాతీయ పతాకాన్ని విద్యార్థులు చేతబూని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ ఎదుట ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా, కుల, సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి , జిల్లా గ్రంథాలయంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా ప్రధాన న్యాయస్థానంలో జడ్జి ఎం.ఆర్ సునీత పతాకావిష్కరణ గావించారు. వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్‌తో పాటు పోలీస్ శాఖలో 14 మంది ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు బంజారా నృత్యంతో బంజారా సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పారు. సైనిక వేషధరణలతో దేశభక్తి గీతంతో దేశ సైనికుల త్యాగాలను కీర్తిస్తు చేసిన సాహస ప్రదర్శనలు అబ్బురపరిచాయి. భరత నాట్యం కూచిపూడి తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు.

జోగుళాంబ గద్వాల జిల్లాలో..

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కలెక్టరేట్‌తోపాటు పార్టీ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ సంతోష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, గద్వాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో నర్సింగరావు తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎస్పీ తోట శ్రీనివాస రావు ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ శాఖలో ఈశ్వరయ్య, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, ప్రభాకర్, శివచారి, శ్రీనివాస్ తదితరులకు సేవా పతకాలు అందజేశారు. అలాగే జిల్లా పశువైద్య కార్యాలయంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, అబ్కారీ శాఖ కార్యాలయంలో సీఐ గణపతి రెడ్డి, జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో వెంకటేశ్వర్లు జిల్లా కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను అవిష్కరించారు.

వనపర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండావిష్కరణ గావిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి జిల్లా గ్రంథాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరణ గావిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి కోర్టు ఆవరణలో జెండావిష్కరణ గావిస్తున్న న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత.

గద్వాల ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్పీ తోట శ్రీనివాస్ రావు

గద్వాల బీఆర్ఎస్ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు


గద్వాల కాంగ్రెస్ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

జోగుళాంబ గద్వాల కలెక్టరేట్‌లో జెండావిష్కరణ చేస్తున్న కలెక్టర్ సంతోష్

అలంపూర్ జాతీయ జెండా ఎగురవేస్తున్న జడ్జి కమలాపురం కవిత

పదో పటాలంలోని చిన్నారులతో అదనపు కమాండెంట్ సుబ్రహ్మణ్యం,సిబ్బంది

గోపాల్‌పేట రెవెన్యూ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన తాసీల్దార్ తిలక్ కుమార్‌రెడ్డి

ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్

అలంపూర్ మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ

జోగుళాంబ గద్వాల జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో జెండాను అవిష్కరిస్తున్న అధికారి వెంకటేశ్వర్లు

అయిజ తాసీల్దార్ కార్యాలయంలో త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్న తాసీల్దార్ జ్యోతి

ఇటిక్యాల తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో జెండా వందనం చేస్తున్న తాసీల్దార్, అధికారులు

మల్దకల్ ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎంపీడీవో ఆంజనేయరెడ్డి

పాన్‌గల్ తాసీల్దార్ కార్యాలయంలో ..

పెద్దమందడి మండల కేంద్రంలో..

పెబ్బేరులో ప్రదర్శన నిర్వహిస్తున్న యువకులు

గట్టు ఎంపీడీవో కార్యాలయం వద్ద ..

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

మానాజీపేట జెడ్పీహైస్కూల్‌లో విద్యార్థులకు కలామ్స్ డైరీ అందజేస్తున్న ఉపాధ్యాయులు

వనపర్తి జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు